వొచ్చిందా? నువ్వేనామడికట్టుకున్నావ్? చాలు! నీచదువు చట్టుబండలుకాను. పోతున్నావా? అగు! మాట! వెళ్ళకు! ఒట్టే! కానీలే! "పోవుచున్నాడే నావిభుడు నామనసును గొని పోవుచున్నాడే ఏఁ-ఏఁ-ఏఁ-" (మూర్ఛపోతుంది.)

ప్రవరుడు:—(కొంతదూరం వెళ్ళి) ఇదేం ఖర్మమొచ్చింది? నాగుళిక నాకు దొరకకూడదూ? వెతుక్కుంటాను దొరికితే పోవొచ్చు.

(నిష్క్రమించును.)

అయ్యల సోమయాజుల సుబ్బారావు.

# నా సీ క్ల బు ల్ మ ర గి.

ప్రతీప్రాణికీ ఏదోవిధమైన వంక [illegible] ఎంతబుద్ధిమంతుడయిన ఓ చిన్న దుర్బుద్ధి యుండకమానదు. ఎందుచేతనంటారా పెద్దఅందమైన వుద్యానవనముల మధ్య ఓచిన్న దిష్ఠిపిడత కడతాంరే అట్లాగే దేవుడు ఓ చిన్నవంక పెడతాడు. యిటువంటిది ప్రతిమానవునికీ ప్రాణికికూడ వుంటుంది. అట్లాగే ఓచిన్న తోక లేక (బిరుదు) ప్రతీవానికీ వుండటం సహజం. నారదుడికి అగ్గిపెట్టె అను బిరుదులాగ మన కధకునికి కూడ ఓచిన్న బిరుదుంది. అది ఏమంటారా మణి అని అందరూ పిలచేవారు. అసలు మావాడిపేరు నరసింహము. ఈ Title ఎట్లా వచ్చిందంటే మావాడి నోరువాసనబట్టి ముఖము యొక్క వికృతాకారము బట్టియు వచ్చింది. ఆ వూళ్లో మణిగారంటే పిల్లవాడికికూడ తెలుస్తుంది కాని నరసింహముగారంటే ఎవ్వరికోగాని తెలియదు.

ప్రతీవాడు తగిలించుకొన్నట్టే మావాడు కొన్ని డిగ్రీలు తగిలించుకొని మెడ్రాసు నుంచి వచ్చాడు. ఏదో పెద్దలుసంపాదించిన కాస్త భూమి తగలేయకుండా అత్తవారివల్లే చదువుకొన్నాడు. ఈరోజుల్లో ప్రతీవానికీ పొద్దున్నే వుండవలసింది కాఫీ. అది మావాడికికూడ అలవాటయింది మెడ్రాసులో. ఈరోజుల్లో కాఫీతాగకుండా వుండేవాళ్లు ఒక్కళ్లన్నా వున్నారా? వుద్యోగంకోసం తిరిగితిరిగి ప్రాణాలు విసికాయి. ఎక్కడా వుద్యోగం దొరకలేదు. ఎక్కడచూసి నడిగ్రీలు తగిలించుకొని తిరిగేవాళ్లే అయితే ఇంకెక్కడ దొరుకుతావి వుద్యోగాలు. ఏదివున్న లేకపోయినా మావాడికి పొద్దున్నే కాఫీమాత్రముండాలి. అందుగురించి పొద్దుటే దేవాలయమునకుపోయి ముడుపు చెల్లించుకు వచ్చేవాడు ప్రతిరోజూ. వుద్యోగము దొరకకపోతే పోనీగాని వ్యవసాయం చేయరా అంటే తనబిరుదులకు లోటొస్తుందంటాడు. సంపాదన లేనివాడికి ఎందుకుచెప్పండి షోకులు. రాజాస్నోలు, ఇంట్లో గ్రామఫోను, హార్మోణీ, కేరమ్సు బోర్డు ఇల్లంతా Electric lights న్నూ. సంపాదన వున్నవానికంటే పరవాలేదు.

భార్య కాపరానికివచ్చి నెల్లాళ్ళయింది. అవిడపూర్వాచార పరాయణురాలు. ఏదో కొద్దిగా చదువుకొన్నప్పటికీ అంత తెలివైనదికాదు. కానీ మామణిగాడింటికి వచ్చినతరువాత కొద్దిఫేషనులుకూడ నేర్పాడు. ఆవిడ పల్లెటూరుపిల్లగుటచే కేరమ్సుబోరుచూచి ఇదేమిటి పొయ్యిలో పెట్టేయనాఅంది. ఇలావుంటుంది, పల్లెటూరువా

ళ్ళను చేసుకోబట్టి నాపరువంతా పోతున్నదన్నాడుమణి. పల్లెటూరు వాళ్ళను చేసుకోకపోతే పట్నవాసపువాళ్ళనే చేసుకోలేకపోయారా మిమ్మలను బ్రతిమాలి చేసారాఅని ఝూడించింది. కమలం.

ఓనాడు కమల ఒకతెవుండగా పోస్టుబంట్రోతు ఓవుత్తరం ఇచ్చిపోయాడు. కమలం ఏదోఫస్టుఫారం వరకు చదివింది కాబట్టి పైవూరుపేరు తెలుసుకొంది. కాని లోపలి విషయాలు చదివిన అర్ధముకాలేదు. పాపం ఏంచేస్తుంది. తన యొక్క ప్రారబ్ధం అనుకొని వూరుకుంది. కాని తండ్రి ఏంవ్రాసాడో తెలుసుకోవాలని కాతృత ఎక్కువగావుంది. పోనీ తెలుగులోటన్నా వ్రాయలేదు. ఎక్కడో వెధవింగ్లీషుని వ్రాసాడని తండ్రిమీద కోపమొచ్చింది కమలంకు. మళ్ళీ వాళ్ళు ఇంకా చదువుకోమని చెప్పినప్పుడు చదువుకో పోవటం తనతప్పేయని ఒప్పుకున్నది. మణిగాడు రావటంతోటే వుత్తరం చదివి అర్ధం చెప్పమంది.

(మణి ఆలోచిస్తూ కూర్చుండును)

"ఎందుకంతఆలోచన వుత్తరం చదవటానికి?"

"..........."

"ఏంచదవరా ?"

"చదువుతాగాని ఓకోరికవుంది తీరుస్తావూ?

"ఏంకోరికో చెప్పండి వీలయితే తీరుస్తాను"

"ఒట్టెయ్యి"

"అక్కర్లేదు ఇంతమాత్రముకే ఒట్టా?"

"చెప్పినతరువాత చెయ్యకపోతేనో?"

"అనను చెప్పుమురా?"

"అలాకాదు ఒట్టెయ్యి"

"మరిచదివి అర్ధంచెప్తారా?"

"తప్పకుండా చెప్తా"

"అట్లయితే చెప్పండి" (ఒట్టువేయును)

"రేపుమంచిరోజు. నీకు చదువుచెప్పాలని వుంది"

"ఇప్పటిదాకానేను అదేఅనుకొన్నాగాని ఎందుకొచ్చినచదువు అంది. మీరుచదువుకొని ఇంత బాముకొంటున్నారా నేబాముకోలేకపోయానా"

"మరి ఒట్టుకూడవేసావు"

"అట్లయితే చదువుకుంటా లెండి"

"నిజమేనా?"

"ఊం"

"లోపలచదువుతారా"

కమలం స్కూలుఫైనలు ఫేసుఅయినట్టు తెలిసింది. వున్నభూములమీద వచ్చే ఆదాయంగొద్ది అయినప్పటికి ఖర్చుహెచ్చుగా వుంది. కమలం ఆలోచించింది. ఎట్లాగా ఈఖర్చు తగ్గించటం అని ముందు తనచదువు మానాలని మానివేసింది. తరువాత పెనిమిటి కాఫీఅలవాటు పోగొట్టాలని తలచింది. దానికోసం నానాప్రయత్నములు చేస్తున్నది.

కాఫీక్లబుల్ మరగి అనుప్లేటు ఒకటికొన్నది. కానీ ఇదిభర్తతో చెప్పలేదు. ఓరోజునరాత్రి మణిపరుండగా తనపనులన్నియు ముగించుకొని పడకగదిలోనికెళ్ళింది.

"నాకోకోరిక వుంది తీరుస్తారామణిగారూ?"

"నాన్‌సెన్సు నీకుకూడా మణిగారేనా?"

"నాన్‌సెన్సుఏమిటండీ మీరంటే నేననలేననా మీఊహ. నేమాత్రం అంతవెర్రిదాన్నా"

"ఓహో అప్పుడే ఇంతవరకూవచ్చిందా!"



"ఇంతవరకేమిటి అంతవరకేమిటి నాకోరిక తీరుస్తారా లేదా?"

"ఎందుకుతీర్చాలి?"

"ఒకళ్ళవసరం ఒకళ్ళకుండకమానదు. కాబట్టియిప్పుడు నాకోరిక తీరుస్తే రేపు మీకోరిక తీరుస్తా."

"అట్లయితే సరేచెప్పు."

"అట్లాకాదు ఒట్టెయ్యండి"

(తనలో మనకుఏమన్నాలాభముంటే చేద్దాం లేకపోతే మానేద్దాం. ఏంశాశ్వతం మనుష్యులే శాశ్వతంకానప్పుడు ఈవొట్టులుమాత్రం అడ్డువస్తాయా.

(ప్రకాశంగా) "ఇటువంటి వొట్లెన్నన్నా యిస్తా."

(చేతిలోచేయి వేయును)

"మనకుఖర్చుహెచ్చు. రాబడి తక్కువగా వుంది. దాన్నిగురించేనే మీరుచదువుకోమన్నా మానివేయటానికి కారణం. మీరుచేసే దేమిటంటే నామీద దయవుంచి సిగరెట్టు కాఫీహోటళ్ళు మానివేయండి."

"ఓసీ! ఎంతపెద్దఎత్తువేశావే కమలం. ఏమడ్డోయివ్వమంటావనుకొన్నా. ఎంతపెద్దాలోచన ఆలోచించావు. ఎవరకోసం మానివేశావేమిటి. నీకు యింత సరస్వతిసీయందు దయతప్పిందికాబోను. చాలుచాలు యిటువంటి వేదాంతపు కబుర్లు చెప్పకు. నాప్రాణం పోయినా సరే మానివేయను."

"ఇదేనా మీప్రతిజ్ఞ. చేతిలోవొట్టువేసి తిరిగిపోతారా"

"............"

"మానరూ?"

"ముమ్మాటికి మానను. ఫో"

[రాత్రి పదిగంటలుఅవుతుంది. గదిలో కమలకుర్చీలో కూర్చుని యుండును. మణి పండుకొనియుండును. టేబిలుమీద లైటు వెలుగుచుండును. ప్రక్క గ్రామాఫోనుపెట్టి యుండును.]

"ఏమండీ మణిగారు మీరు మొన్న కాఫీహోటల్లో కాఫీక్లబుల్ మరగి" అనుప్లేటువేస్తే అయ్యరుతో దెబ్బలాడి తీయించేసారేమండి"

కాఫీక్లబుల్ మరగి.

" నీకెవరుచెప్పారు ? అవునుకాని నీకుకూడ వేళాకోళమే, మణిమణి ప్రాణంతీస్తున్నావు. రేపు నుంచి అన్నావంటే లెంపవూడిపోతుంది జాగ్రత్త

" లెంపవూడగొట్టినప్పుడు చూద్దాంలెండి "

" ఏడిసావులే, ఏంచేస్తావు "

" మాటలుమాత్రం తిన్నంగారానియ్యండి. మిమ్మల్ని మణిగారంటె కోపంరాలేదూ, మరి. నన్నుఅంటె నేవూరుకొంటానా.

" ఏడిశావులే. అతికప్రసంగంచెయ్యకు నిద్ర వస్తుంది "

" ఏమండి ఏడిశావులే అంటారెందుకు అస్తమానం. నేనేడిస్తే మీకుచూద్దామనియున్నదా"

" నీకోనమస్కారంచేస్తాగాని నిద్రపోనియ్యి"

" అవునుకాని మణిగారు అసలుసంగతి విడచిపెట్టి యిందులో దింపారేమిటి "

" అసలుసంగతేమిటీ "

" ప్లేటుసంగతి "

" ఆప్లేటువేస్తే నాకువల్లు కంపరమెత్తుతుంది మాఅందరను అన్నట్లుకాదుమరి. అదికాకవాడు వేయవచ్చా ఆప్లేటు? వాడు చెదపకాకపోతే ఆప్లేటు వేసుకొంటాడా కాఫీహోటల్లో "

" గుమ్మడికాయలుదొంగంటె భుజములుతడుముకొన్నాడట. అట్లా మీకెందుకండి "

" మణి అనవద్దన్నానా. ఓనమస్కారము చాలకపోతే ఇంకోటి తీసుకొని మణిఅనటంమానివెయ్యి "

(గ్రామఫోనుకు కీయిచ్చి) " కాఫీక్లబుల్ మరగి " అనుప్లేటు వేయును "

" అబ్బ నీయిష్టమొచ్చినన్ని పేర్లుపెట్టిపిలువు ఒప్పుకొంటాకాని ఆప్లేటు తీసివెయ్యి.

" అంతకష్టముగావుంటే మీరువినకండి "

" యింకసిగరెట్టు కాల్చనుగాని ఆప్లేటు తీసివెయ్యి "

" మరి కాఫీహోటలో "

" అదీమానివేస్తాకాని "

" మరి నాకునమ్మకమేమిటి "

" నామాటే నీవునమ్మ. ఇంక ఎప్పుడూ వెళ్ళను. కాల్చను. లెంపలు వేసుకొంటాను. (అని వేసుకోబోవును)

(వద్దంటూ చేతులుపట్టుకొనును) " ముమ్మాటికి మానివేస్తారా ? "

" తప్పకుండా మానివేస్తా "

" అట్లయితే ఈప్లేటు తీసివేయనా ? "

" తీసివేయుటమేకాదు. బద్దలుకొట్టెద్దూ "

" మరి బద్దలుకొడితే మళ్ళీమీరు హోటళ్ళమురుగుతారేమో "

" మరగను. బద్దలుకొట్టెయ్యి "

(ఇదుగోబద్దలుకొట్టుతున్నా అని చేతితో పట్టుకొని పైకిఎత్తును ప్లేటును) " ముక్కలన్ని ఏరండి "

" ఎందుకు "

" కాలుమందుకన్న వుపయోగిస్తాయి. ఓముక్కన్న పోనియ్యవద్దు జాగ్రత్తగా చూడండి బద్దలు కొడుతున్నా.

చెల్లూరి వీరభద్రరావు.

# వీరయ్య వీధి నాటకం.

వీరయ్యకు వీధినాటకము అంటే చాలాసరదా. ఒకరోజున వాళ్ల వీధిలో నాటకంవెయ్యించాలి అనుకొన్నాడు. కాని పైకములేదు. ఏలాగురాయని ఆలోచించినాడు. అంతట్లో వాళ్ళింటికి ఎదురుగానున్న వెంకయ్య ఆదారిని పోతూవుంటె, ఒరే, యిల్లాగాయని పిల్చాడు.